625) లలిత

ప॥ నీవే యంతర్యామివి నీవున్నదేవైకుంఠము।
ఆవల బరమపదమన నింకా గలదా॥

చ। యిందరు జంతువులు నీవిచ్చినరూపులు మోచి।
బొందితో నీకే నెలవై పుట్టినారు।
కందువ నీప్రపంచపు కైంకర్యములు సేసి।

**************************************************************************************



**************************************************************************************

అందరి జీవన్ముక్తు లదివో చాలదా॥

చ॥ యేలిక పంచినపనే యింద్రియభోగములెల్ల।
తోలితోలి రాచాజ్ఞతోయకున్నారు।
కాలము నిన్ను బాయరు గర్భగోళమందున్నారు
యీలోకమే సాలోక్యమిది యింత చాలదా॥

చ॥ జ్ఞానము నజ్ఞానమేది స్వామికార్యములోన।
మానక నీపనులలో మత్తులైనారు।
శ్రీనాథుడవు నీవే శ్రీవేంకటేశ్వర।
నీనాటకములోనే నిత్యులైరి చాలదా॥